# యేసు క్రీస్తు పునరుత్థానము మనకు ఏమేమి మేలులు చేయును?

పునరుత్థానము పొందుకొని దేవునితో నిరంతరము జీవించుటకు ఏ మానవునికైన ఎంతో సంతోషము. కాని ఈ పునరుత్థానము దయచేయువాడు యేసే మరియు యేసునందలి విశ్వాసములో కొనసాగినపుడే ఈ పునరుత్థానము పొందుకుంటాము (యోహాను 11:25-26). యేసు దేవుని కుమారుడు మరియు దేవునితో సమానుడు కనుక తండ్రియైన దేవుడు ఏలాగు మృతులను లేపునో ఆలాగే కుమారుడును బ్రతికించును (యోహాను 5:21-29). దేవుడు తానే యేసు క్రీస్తును మృతులలో నుండి లేపి యేసునకు సర్వాధికారము ఇచ్చియున్నాడు (ఎఫెసి 1:20-23). ఈ యేసు క్రీస్తు సర్వసృష్టికంతటికి ఆదిసంభూతుడు. సర్వము ఆయన ద్వారను, ఆయనను బట్టియు సృజింపబడెను. ఆయన సమస్తమునకు ఆధార భూతుడు (కొలస్స 1:15-18). ఈ యేసు మన అపరాధముల నిమిత్తము సిలువ వేయబడి మరణించెను. కాని తాను పునరుత్థానము పొందుకొని ఆయనే మనలను నీతిమంతులుగా తీర్చుచున్నాడు (రోమా 4:25).

## 1. ఆత్మీయ పునరుత్థానము పొందుకోవాలి

ఈ లోకములో మనము ఇంకను జీవించుచుండగనే ఆయన మనకు మొదటిగా ఆత్మీయ పునరుత్థానము దయచేయు చున్నాడు. మనము మన అపరాధముల చేతను పాపములచేతను చచ్చిన వారమైవుండగా దేవుడు మనలను క్రీస్తుతో కూడ తన మహా ప్రేమను బట్టి బ్రతికించుచున్నాడనియు, ఈ ఆత్మీయ పునరుత్థానము కృప ద్వార ఉన్న రక్షణ అనియు పౌలు వ్రాయుచున్నాడు (ఎఫెసి 2:1-5, 1 యోహాను1:9). చదువరీ! ఒక వేళ ని జీవితము యేసులో లేని యెడల మారుమనస్సు పొంది యేసులో జీవించి ఈ ఆత్మీయ పురుత్థానము మొదటిగా నీవు అనుభవించాలి.

## 2. దేవుడు మనకు శరీర పురుత్థానము దయచేస్తాడు

రెండవ పునరుత్థానము శరీర పురుత్థానము. ఆదాము వంశములో జన్మించిన వారంతా పాప ఫలితముగా శరీర మరణము పొందుదురు. కాని పరిశుద్ధాత్మ ద్వార జన్మించిన యేసు క్రీస్తు ఏ పాపము లేకయే మానవుల పాపములకై సిలువలో ప్రాయశ్చిత్తము చేసి మరణించాడు. తన శరీరము సమాధిలో ఉంచబడెను. కాని మూడు దినముల తరువాత అదే తన శరీరము మహిమ శరీరముగా పునరుత్థానము పొందుకొనెను. యేసు క్రీస్తు శరీరము మహిమ శరీరముగా మార్చబడినట్లుగానే యేసు క్రీస్తులో పురుత్థానము పొందుకొని ఆత్మ ద్వారానే యేసు క్రీస్తు రాకడలో పునరుత్థానము పొందుకొని మహిమ శరీరములు పొందుకుంటారు (1 కొరింథీ 15:20-23, | థెస్స 4:13-17, హెబ్రీ 9:28). నేడు మనము రక్త మాంసములతో కూడిన క్షయమైన శరీరము కలిగి ఉన్నాముకాని నాడు యేసు క్రీస్తు పొందుకొనినట్లుగానే అక్షయమైన శరీరము మనమును పొందుకుంటాన్ల (1 కొరింథీ 15:50-54). ఈ పురుత్థానమునకు శ్రేష్టమైన పునరుత్థానమనియు (హెబ్రీ 11:35) లేదా జీవ పునరుత్థానమనియు (యోహాను 5:25-29) లేఖనములలో వ్రాయబడినది.

### 3. శరీర పునరుత్థానము పొందుకుంటానని యోబు నిరీక్షించాడు

యోబు తన ఆస్తిని, తన కుమారులను, కుమార్తెలను మరియు తన శరీర ఆరోగ్యము పోగొట్టుకున్నాడు. ఈ కీడంతటికి మూలకారణము సాతానుడే (యోబు 1:9-12,2:4-7). అయినను అతడు గొప్ప విశ్వాసము కలిగి తాను ఒక దినము శరీర పునరుత్థానము పొందుకొని దేవుని చూచెదనిని నమ్మియున్నాడు (యోబు 19:23-27), శ్రమలలో బాధలలో యోబు వలె గొప్ప విశ్వాసము కలిగి ఉన్నావా? లేదా ప్రార్థించి అట్టి గొప్ప విశ్వాసము పొందుకోవాలి.

పునరుత్థానము లేదని చెప్పు సద్దూకయ్యులకు అపజయము. నాడు సద్దూకయ్యులు పునరుత్థానము లేదనియు, దేవ దూతలు లేరనియు, ఆత్మ లేదని చెప్పేవారు (అపొ కా|| 7:23-8, మత్తయి 22:23, మార్కు 12:18, లూకా 20:27). కాని అపొస్తలులు యేసు పొందిన పునరుత్థానము, మరియు యేసును విశ్వసించే వారు పొందనైయున్న పునరుత్థానమును ధైర్యముగా ప్రకటించిరి. సద్దూకయ్యులు వారికి ఎన్ని ఆటంకములు కలుగచేసినను వారు పునరుత్థాన | సత్యమును అణచలేక పోయిరి (అపొ కా ॥ 4:1-4), ఇందుకే దేవుని గూర్చిన జ్ఞానము కొందరికి లేదు అని పౌలు చెప్పుచున్నాడు (1 కొరింథీ 15:34). ఈ పునరుత్థానమును గూర్చిన విశ్వాసము లేదా జ్ఞానమును లేనియెడల దేవుని ప్రార్థించి గొప్ప విశ్వాసము, గొప్ప జ్ఞానము నీవు పొందుకోవాలి.

## యేసు క్రీస్తు పునరుత్థానము మనకు ఏమేమి మేలులు చేయగలదో కొన్నింటిని నేర్చుకుందాము.

### 1. యేసు పునరుత్థానము కలవరములను కొట్టివేయును

స్త్రీలు ఆదివారమున పెందలకడనే లేచి ఆయనకు సుగంధ ద్రవ్యములు పూయవలెనని బయలుదేరిరి. కాని ఆ సమాధి ద్వారము నుండి ఆ పెద్దరాయి ఎవడు దొర్లించునని కలవరములో ఉండిరి (మార్కు 16:1-3). కాని ప్రభువు దూత పరలోకమునుండి దిగివచ్చి ఆరాయిని పొర్లించి దాని మీద కూర్చుండెను (మత్తయి 28:2). నీవును యేసును ప్రేమించుచున్నట్లయితే నీ జీవితమునకు అడ్డముగా ఉన్న బండలను దేవుడు తొలగిస్తాడు.

### 2. యేసు పునరుత్థానము రోమా ప్రభుత్వమునకు అపజయము కలిగించినది.

ప్రధాన యాజకులు మరియు పరిసయ్యులు చేసిన సలహా మేరకు యేసు సమాధిని భద్రము చేయుటకు పిలాతు సైనికులను నియమించాడు. వారు సమాధి ద్వారమునొద్దనున్న ఆ పెద్ద రాయికి రోమా ప్రభుత్వము యొక్క ముద్ర వేసారు (మత్తయి 27:62-66). కాని ప్రభువు దూత ఆ రాయిని దొర్లించి దాని మీద కూర్చుండెను (మత్తయి 28:2).

నీవును యేసును ప్రేమించు వ్యక్తి అయిన | యెడల సత్యమునకు విరోధముగా, అధికారులు లేక మరి ఎవరైన చేయు మోసపూరితమైన ఆలోచనలను దేవుడు వ్యర్థము చేస్తాడు.  సమాధి యొద్దకు రానై ఉన్న భక్తి గల స్త్రీలకు సైనికులు ఏమియు చేయక తామే వణకుతూ చచ్చిన వారివలె ఉండిరి (మత్తయి 28:4); నిన్ను కూడా నీ ప్రయాణములో కాపాడుటకు దేవుడు తన దూతలకు ఆజ్ఞాపించును . (కీర్తనలు 91:11).

## 3. యేసు పునరుత్థానము దుఃఖముతో ఉన్న వారికి ఆదరణ కలిగించును

మొదట స్త్రీలు దూత సందేశము విని సమాధి యొద్ద నుండి పారిపోయిరి (మార్కు 16:5-8). కాని వీరిలో ఒకరైన మగ్దలేనే మరియ  ఖాళి సమాధి సందేశము పేతురు యోహానులకు తెలిపి ఆమె తిరిగి వచ్చి సమాధి యొద్ద ఏడ్చుచుండెను (యోహాను 20:1-11); యేసు అమ్మా ఎందుకు ఏడ్చుచున్నావని తన మొదటి ప్రత్యక్షత మగ్దలేనే మరియకు దయచేసాడు (యోహాను 20:15-16); నీవును యేసును మిక్కుటముగా ప్రేమించుచున్న యెడల ఆయన నీ హృదయ నెరవేర్చి నిన్ను తృప్తి పరుస్తాడు (మార్కు 16:9), మగ్దలేనే మరియలో 7 దయ్యములు ఉండినవి. ఎవరును ఆమెకు ఏ సహాయము చేయని స్థితిలో యేసు ఆమెను స్వస్థపరచాడు. తదుపరి ఆమె తన జీవితములో యేసును మిక్కుటముగా ప్రేమించింది. నీవున చేసినమేళ్ళను జ్ఞాపకము చేసుకొని ఆయనను మిక్కుటముగా ప్రేమించాలి.

## 4. యేసు పునరుత్థానము శత్రువులకు తెలియకుండనే గొప్ప కార్యములను జరిగించును

యేసు భౌతిక పునరుత్థానము కాకుండ మహిమ పునరుత్థానము పొందియున్నందున సమాధి ద్వారమునకు పెద్ద బండ అడ్డముగా యుండగనే ఆ కావలి వారికి తెలియకుండగనే ఆయన సమాధి బయటకు వచ్చాడు. మహిమ పునరుత్థానము  పొందుకొనిన యేసునకు ఆనాటి బండ కాదు ఈనాటి ఏ లౌకిక శక్తియు అడ్డు బండలుగా ఉండ జాలవు. దేవుడు తన దూతను పంపినాడు యేసును ప్రేమించిన స్త్రీలకు శిష్యులకు మరియు నాటి, నేటి ప్రపంచమునకు ఆయన లేచియున్నాడనియు ఆయన ఆసమాధిలో లేడని కనుపరుచుటకే ఆ అడ్డు బండను ఆ తరువాత తొలగించాడు (మత్తయి 28:1-2, మార్కు 16:6-7). నీవును ఆయనను ప్రేమించిన యెడల నీ కొరకు ఆయన గొప్ప కార్యములను చేసి నీ శత్రువులను పారద్రోలుతాడు.

## 5. యేసు పునరుత్థానము భయములో ఉన్న వారికి సమాధానము దయచేయును

శిష్యులు యూదులకు భయపడి తాము కూడియున్న ఇంటి తలుపులు మూసికొని ఉన్నను వారికి ప్రత్యక్షమై రెండు పర్యాయములు సమాధానము ప్రకటించాడు (యోహాను 20:19-20). మరియు ఆయన శిష్యులపై పరిశుద్ధాత్మను ఊది, ప్రజల పాపములను క్షమించు అధికారము వారికి ఇచ్చాడు (యోహాను 20:21-23); నీవును యేసును ప్రేమించిన యెడల ఆయన నీకు సమాధానము దయచేసి నిన్ను దృఢపరుస్తాడు (యోహాను 14:27, 16:33);

## 6. యేసు పురుత్థానము తన్ను ప్రేమించువారిని బలపరచునది

పేతురు తాను యేసుతో ఉండలేదని, తాను యేసును ఎరుగనని ముమ్మారు బొంకియున్నాడు. (మత్తయి 26: 70, 26:72, 21:74). కాని యేసు పేతురు తన్ను వెంబడించువాడైనందున ఆయన బలహీనత ముందుగానే ఎరిగి ఆయన కొరకు యేసు ప్రార్థించాడు (లూకా 22:31-34). పునరుత్థానము పొందిన తరువాత యేసు పేతురునకు తన ప్రత్యేక ప్రత్యక్షతను కూడ దయచేసి పేతురు యేసును ప్రేమించుచున్నాడని ముమ్మారు ఒప్పింపచేసాడు. మరియు యేసు తన గొర్రెలను మేపుమనియు, కాయుమనియు ఆదేశము ఇచ్చాడు (యోహాను 21:15-18). తరువాత పేతురు గొప్ప అపొస్తలుడుగా మార్చబడ్డాడు. నీవును యేసును ప్రేమించిన యెడల ఆయన ని బలహీనతలను సరిచేసి తన సేవలో వాడుకుంటాడు.